న్యాయ పూర్తి వివరణ

న్యాయ పరిధి : ఇతరాలు
సెక్షన్ పరిధి : బడుగు వర్గాల చట్టాలు
ఉప సెక్షన్ పరిధి : అత్యాచార నిరోధక చట్టం

## సంక్షిప్తంగా న్యాయ సమాచారం

షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల సభ్యుల పై జరిగే అత్యాచారాలు, దౌర్జన్యాలను నిరోధించి వారికి పరిహార పునరావాసాలు కల్పించడానికై ఈ చట్టం రూపొందించబడింది.

## విపులంగా న్యాయ వివరాలు

షెడ్యూల్డ్ కులము లేదా షెడ్యూల్డ్ తెగకు చెందని వ్యక్తి అట్టి కులము లేదా తెగకు చెందిన వారిపై ఈ క్రింద పేర్కొన్న నేరాలకు పాల్పడితే అతనిని చట్టం శిక్షిస్తుంది.

- తినరాని వస్తువులను తినమని, త్రాగమని బలవంతం చేయడం.
- మల విసర్జన లేదా చెత్తను వారి ఇంటి పరిసరాలలో వేసి వారిని అవమానించడం.
- నగ్నంగా వారిని పరేడు చేయించడం లేదా ఒంటికి మొహానికి పెయింట్ వేసి పెరేడు చేయించడం.
- తన భూమిని సాగు చేయకుండా చేయడం.
- భూమి, నీటి వనరులపై తనకు హక్కు లేకుండా చేయడం.
- వెట్టిచాకిరీ చేయించడం
- తనకు ఇష్టమైన వారికి వోటు చేసే వీలు లేకుండా చేయడం.
- తప్పుడు కేసుల్లో ఇరికించడం.
- ప్రభుత్వ అధికారులకు తప్పుడు సమాచారం అందించి, వారి కోపానికి గురి అయ్యేలా చేయడం.

- అందరి ముందు అతనిని అవమానించడం, కించపరచడం.
- ఒక మహిళను లైంగికంగా వేధించడం
- బహిరంగ ప్రదేశాలకు వెళ్ళే హక్కును లేకుండా చేయడం.
- అతని ఇంటిని, ఊరును వదిలి వెళ్ళేటట్లు చేయడం.
- తప్పుడు నేరము చేసినట్టు అతనిని ఇరికించి అతనికి శిక్ష పడేటట్లు చేయడం.
- అతను నివాసముండే స్థలమును కాల్చి అతనికి హాని కలుగచేయడానికి ప్రయత్నించడం.
- ఒక ప్రభుత్వ ఉద్యోగి అతనిపై అత్యాచారం కాని దౌర్జన్యం కాని చేయడం.

ఈ చట్టం కింద పేర్కొన్న నేరాలన్నీ పట్టదగిన నేరాలు. పోలీసువారు వారంటు లేకుండానే నేరస్థులను నిర్బంధించి దర్యాప్తును మొదలుపెట్టవచ్చు.

ఈ చట్టం కింద కనిష్టంగా 6 నెలల జైలుశిక్ష గరిష్టంగా 5 ఏళ్ళ జైలుశిక్ష మరియు జరిమానా విధించబడవచ్చు. ఈ కనిష్ట పరిమితి కొన్ని సందర్భాలలో ఏడాదికి పొడిగించవచ్చు మరియు గరిష్ట పరిమితిని జీవిత ఖైదుకు లేదా మరణ శిక్షకు పొడిగించవచు.

ఈ చట్టం కింద నిర్వర్తించవలసిన విధులను, షెడ్యూల్డ్ కులము లేదా షెడ్యూల్డ్ తెగకు చెందని ప్రభుత్వ ఉద్యోగి నిర్లక్ష్యం చేస్తే, అతనికి 6 నెలల వరకు జైలుశిక్ష పడవచ్చు. ఈ చట్టం కింద ఆంటిసిపేటరీ బెయిలు పొందే అవకాశం కూడా లేదు. బాధితులకు రూ. 20,000/- నుండి రూ. 200,000 వరకు నష్టపరిహారం చెల్లించవచ్చు. క్లైంలను పొందుటకు జిల్లా మేజిస్ట్రేటునుగాని, జిల్లా సంక్షేమ అధికారిని కాని సంప్రదించవచ్చు. కేసు దర్యాప్తు, విచారణ సమయంలో ప్రయాణ ఖర్చులను, రోజూవారీ ఖర్చులను ప్రభుత్వం అతనికి ఇస్తుంది.

## ఎరిష్కార పద్ధతి

## సెక్షన్ పేరు

సెక్షన్ 3

## ఫిర్యాదు ఎవరికి ఇవ్వాలి / ఎక్కడ ఇవ్వాలి ?

స్వయంగా బాధితులు కాని నేరం జరిగినట్లు తెలిసిన ఏ వ్యక్తి అయినా దగ్గరలో ఉన్న పోలీసు స్టేషనుకు ఫిర్యాదు పంపవచ్చు.
పోలీసువారు ఫిర్యాదును ఎఫ్.ఐ.ఆర్ రూపంలో నమోదు చేసుకుని, డిప్యూటి సుపరింటెండెంట్‌కు తక్కువ కాని హోదాలో ఉన్న పోలీసు అధికారి దర్యాప్తు చేపడతారు. 30 రోజుల్లో దర్యాప్తును ముగించవలసి ఉంటుంది.

## కేసు ఫైల్ చేయడం ఎలా ?

పోలీసు వారు చర్య తీసుకోవడానికి నిరాకరిస్తే, జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

## తరువాత

ఈ క్రింది అడ్రెస్సుకు ఫిర్యాదు చేసి వారి సహాయమును పొందవచ్చు
షెడ్యూల్డ్ కులాలు మరియు తెగల జాతీయ కమీషను
భారత ప్రభుత్వం
5th ఫ్లోర్, లోక్ నాయక్ భవనము,
ఖాన్ మార్కెటు,
న్యూ ఢిల్లీ - 110 003
ఫోన్ : (011) 2462 0435
ఫాక్స్ : (011) 2462 5378